# దేవరకొండ డివిజన్ డ్యాన్సర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షునిగా జగన్ మాస్టర్ నియామకం

### అభినందించి శాలువతో సన్మానించిన ఆర్కే ఫౌండేషన్

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ డివిజన్ డ్యాన్సర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా జగన్ మాస్టర్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు అభినందనలు తెలిపేందుకు దేవరకొండకు చెందిన పలువురు ప్రముఖులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పున్న రామకృష్ణ, కరాటే మాస్టర్ శ్రీను, పొట్ట విజయ్ కుమార్, మక్ బుల్ తదితరులు పాల్గొని జగన్ మాస్టర్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన కేక్ కట్ చేసి అందరితో తన సంతోషాన్ని పంచుకున్నారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన అసోసియేషన్ పెద్దలకు జగన్ మాస్టర్ కృతజ్ఞతలు తెలిపారు. దేవరకొండ ప్రాంతంలో డ్యాన్స్ కళాకారుల అభివృద్ధికి, వారికి అండగా నిలిచేందుకు తనవంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.




# తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ సర్వసభ్య సమావేశం

### దేవరకొండ మున్సిపల్ చైర్ పర్సన్ సన్మానించిన తెలంగాణ చేనేత ఐక్యవేదిక

**దేవరకొండ నీలగిరి వార్త**



తెలంగాణ చేనేత ఐక్యవేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ సర్వసభ్య సమావేశం రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ ఆధ్వర్యంలో వార్షిక హైదరాబాదులోని ఆందోల్ మైసమ్మ దేవాలయంలో అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్య క్రమంలో రాష్ట్ర నలుమూలల నుండి హాజరైన ప్రతినిధులు, చేనేత రంగ ప్రతినిధులు పాల్గొన్నారు. వేదికపై ఉన్న ప్రముఖులు చేనేత రంగ అభివృద్ధి, నేతన్నల సంక్షేమం మరియు రాబోయే కాలంలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు ఒకరికొకరు జ్ఞాపికలను అందజేస్తూ తమ ఐక్యతను చాటుకున్నారు. చేనేత వృత్తిని ప్రోత్సహించేందుకు మరియు ప్రభుత్వ పరంగా నేతన్నలకు అందాల్సిన సదుపాయాలపై సమావేశంలో పలు కీలక తీర్మానాలు చేశారు. కార్యక్రమమంతా ఎంతో ఉత్సాహంగా, ఐక్యతతో కొనసాగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీర మోహన్ మాట్లాడుతూ చేనేత రంగానికి ప్రభుత్వం చేయూతనివ్వాలని పద్మశాలిల ఐక్యతకు రాష్ట్రవ్యాప్తంగా కన్వీనర్లను వేయడంతో పాటు తానే స్వయంగా పర్యటిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా నూతన మున్సిపల్ చైర్పర్సన్ అయినా పున్న శైలజ వెంకటేశ్వర్లను ఘనంగా శాలువతో సన్మానించారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం.

**నడిగూడెం నీలగిరి వార్తా ప్రతినిధి:**

సూర్యాపేట జిల్లా నడిగూడెం. మండలం తెల్లబల్లి గ్రామం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999-2000 ల సవత్సరశీ లో విద్య ను అభ్యసించిన టువంటి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఆనాటి రోజుల్లో విద్యను బోదిశీచిన గురువులు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన తో కార్యక్రమం ప్రభించారు. తదనంతరం గురువు లకు శాల్వాలు కప్పి పుష్పగుచ్చాలతో సత్కరించారు. తదుపరి కార్యక్రమం వారి పాత అనుభవాలు స్కూల్ రోజుల్లో జరిగిన సంఘటనలు విద్యను అభ్యసించిన గురువులు మధ్య జరిగిన జ్ఞాపకాలు గుర్తు చేసుకొ న్నారు. బాగా చదువుకొని కొలువులు సాధించిన విధ్యార్థులను అభినందించారు. కార్యక్రమాన్ని ముగించారు.



## కాంగ్రెస్ పార్టీనూతన మండల అధ్యక్షుడు కాసర్ల కోటేశ్వరరావు,ను సన్మానిస్తున్న మున్నూరు కాపుసంఘం

### "కాపులు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలి.

**మునగాల: ప్రతినిధి నీలగిరివార్త: జులై 05**

మునగాల:మున్నూరు కాపులు విద్యా,ఉపాధి, రాజకీయ రంగాలన్నింటిలో అభివృద్ధి చెందాలని మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కాసర్ల కోటేశ్వరరావు అన్నారు. మండల కాంగ్రెస్ కమిటీ కి ఇటీవల నూతన అధ్యక్షుడిగా ఎంపికైన సందర్భాన్ని పురస్కరించుకొని గ్రామ మున్నూరు కాపు సంఘ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పూర్వకాలము నుండి కుల సంఘాలు ఉండేవని కులంలో ఏదైనా సమస్య లుంటే కుల పెద్ద ఆధ్వర్యంలో అవి పరిష్కరించబడేవని, తమ హక్కుల సాధన కోసం కుల సంఘాల ఏర్పాటు ఎంతైనా అవసరమని ఆయన అన్నారు. వివిధ రాజకీయ పార్టీలలో ఉన్న మున్నూరు కాపు సంఘ ప్రజా ప్రతినిధులు రాజకీయాలకతీతంగా తమ సంఘ అభివృద్ధికి స్వచ్ఛందంగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కుల సంఘంలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి తో పాటు స్థానిక ఎమ్మెల్యే ఎన్. పద్మావతి రెడ్డిల సహాయ సహకారాలతో నిధులు మంజూరు చేయించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. తాటికొండ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కాసర్ల వెంకట్, సంఘ గ్రామ అధ్యక్షుడు తాటికొండ సురేష్,సంఘ పెద్దలు శాఖ ముడి అప్పారావు,కాసర్ల రంగారావు,గుంటుపల్లి శ్రీనివాస్,పరమాత్ముల సత్యనారాయణ,దండి పుల్లయ్య లతోపాటు మున్నూరు కాపు కులస్తులు పాల్గొన్నారు ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన కాసర్ల కోటేశ్వరరావును శాలువాలతో పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

# శ్రీ షిరిడి సాయిబాబా జ్ఞాన సరస్వతి దేవాలయంలో ఘనంగా 20వ వార్షికోత్సవం





**దేవరకొండ నీలగిరి వార్త**

దేవాలయాలను సందర్శించి ఆధ్యాత్మికమైనటువంటి చింతనను అలవాటు చేసుకోవాలని శ్రీ శిరిడి సాయిబాబా జ్ఞాన సరస్వతి దేవాలయం అధ్యక్షులు ఇల్లందుల శ్రవణ్ కుమార్ అన్నారు. దేవరకొండలోని శ్రీ షిరిడి సాయిబాబా జ్ఞాన సరస్వతి దేవాలయం 20వ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది .ఈ సందర్భంగా ఉదయం గణపతి పూజ అభిషేకం మంగళహారతులతో పాటు హోమాన్ని నిర్వహించారు. హోమం లో అల్వాల్ రెడ్డి దంపతులు పాల్గొనగా వేదమంత్రాలతో హోమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఇల్లందుల శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి దొడ్డి సుధాకర్ మాట్లాడుతూ దేవాలయం దినదిన అభివృద్ధితోపాటు ప్రతి గురువారం దేవాలయంలో భక్తుల ఆర్థిక సహాయంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు . అనంతరం దేవాలయానికి వచ్చిన ముఖ్య అతిథులకు శాలువాలతో సన్మానం చేసి తీర్థ ప్రసాదలను భక్తులకు అందించారు. మహా అన్నప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు టీవీ యాన్ రెడ్డి దామోదర్ రెడ్డి దంపతులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**దేవాలయ అభివృద్ధికి సహకరించాలి అధ్యక్షులు ఇల్లందుల శ్రవణ్ కుమార్**

దేవరకొండ పట్టణంలో డిండి రోడ్లో నిర్మించినటువంటి శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయం లో జ్ఞాన సరస్వతి దేవాలయాన్ని సైతం నిర్మించామని తెలిపారు. దేవాలయ అభివృద్ధిలో భక్తుల పాత్ర అద్వితీయమని అన్నారు. ప్రతి కార్యక్రమంలో కమిటీ సభ్యులతో పాటు భక్తులు సైతం అత్యధిక సంఖ్యలో పాల్గొని బాబా యొక్క ఆశీస్సులు పొందుతున్నారని తెలిపారు దేవాలయ అభివృద్ధికి మరింత సహకారం అందించాలని తెలిపారు.

# నాలుగేళ్లుగా నిలిచిన పాఠశాల భవనం. విద్యార్థులకు తిప్పలు

### అసంపూర్తి నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని సీపీఎం డిమాండ్

### ఖాళీ టీచర్ పోస్టుల భర్తీతో పాటు మౌలిక వసతులు కల్పించాలని విజ్ఞప్తి

**గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి, జూలై 5:**



గట్టుపల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణాన్ని నాలుగేళ్లుగా అసంపూర్తిగా వదిలేయడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బండ శ్రీశైలం విమర్శించారు. స్థానిక సమస్యలపై సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా సర్వేలో పాల్గొన్న ఆయన అనంతరం మాట్లాడుతూ, పాఠశాల భవన నిర్మాణాన్ని తక్షణమే పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.?2022లో భవన నిర్మాణానికి బేస్‌మెంట్ వేసి పనులు ప్రారంభించినప్పటికీ నేటికీ పూర్తికాకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. స్థానిక ఎమ్మెల్యే పాఠశాలను దత్తత తీసుకుంటామని ప్రకటించినా ఆ హామీ ఇప్పటికీ అమలు కాలేదని విమర్శించారు.?పాఠశాలలో తరగతి గదులు, వంటగది వంటి కనీస సౌకర్యాలు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గట్టుపల్ మండలానికి ప్రత్యేక ఎంఈఓ కార్యాలయం, అవసరమైన సిబ్బంది లేకపోవడం వల్ల విద్యా పరిపాలన సక్రమంగా సాగడం లేదన్నారు.?మండలంలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్ పాఠశాలల్లో మౌలిక వసతుల కొరత తీవ్రంగా ఉందని, నామాపురం, అంతంపేట గ్రామాల ప్రాథమిక పాఠశాలల్లో వంటగదులు, ప్రహరీ గోడలు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే వివిధ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందనే కారణంతో నియామకాలు చేపట్టకపోవడం సమంజసం కాదన్నారు.?మండలంలోని పాఠశాలల్లో మొత్తం 831 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని, వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని విద్యా మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. మండలానికి ప్రత్యేక ఎంఈఓ కార్యాలయం, అవసరమైన సిబ్బంది ఏర్పాటు కోసం స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.?ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కర్నాటి మల్లేశం, చాపల మారయ్య, మండల నాయకులు కర్నాటి సుధాకర్, కర్నాటి వెంకటేశం, ముసుకు బుచ్చిరెడ్డి, ఎండీ రబ్బానీ తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట జిల్లా మ్యారేజ్ బ్యూరో మీడియేటర్ల నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

### కోదాడలో సర్వసభ్య సమావేశం.. ఏకగ్రీవంగా కార్యవర్గం ఎన్నిక...

### వ్యవస్థాపక అధ్యక్షుడు యాదగిరి, రాష్ట్ర అధ్యక్షుడు డా. నరాల రుకారావు ఆధ్వర్యంలో సమావేశం

### జిల్లా మ్యారేజ్ బ్యూరో మీడియేటర్ల సంక్షేమం, సంఘ బలోపేతంపై చర్చ







**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జూలై 05**

కోదాడ:తెలంగాణ స్టేట్ మ్యారేజ్ బ్యూరోస్ వెల్ఫేర్ అసోసియేషన్ (రిజిస్ట్రేషన్ నెం. 422/2022) వ్యవస్థాపక అధ్యక్షుడు సిగిలంబట్ల యాదగిరి, రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ నరాల రుకారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ జంగయ్య గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఫీ ఆధ్వర్యంలో ఆదివారం కోదాడలో సూర్యాపేట జిల్లా మ్యారేజ్ బ్యూరో మీడియేటర్ల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. జిల్లా మ్యారేజ్ బ్యూరో మీడియేటర్ల సంక్షేమం, సంఘ బలోపేతం, సేవల విస్తరణపై చర్చించిన అనంతరం నూతన జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా వట్టికూటి గురవయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శిగా మోత్కూరి రాఘవాచారి, గౌరవ సలహాదారుగా పొనుగోటి కోటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రాయల సతీష్, ఉపాధ్యక్షుడిగా మెడిసిన్మెట్ల రాంబాబు, మహిళా ఉపాధ్యక్షురాలిగా శాంతి, కోశాధికారిగా అశోక్, కార్యదర్శిగా నల్ల శ్రీనివాస్‌రెడ్డి, మహిళా కార్యదర్శిగా శివకుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా చలపతిరావు, మహిళా ఆర్గనైజింగ్ సెక్రటరీగా భూక్య సైదాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ మ్యారేజ్ బ్యూరో రంగంలో పనిచేస్తున్న మీడియేటర్ల సమస్యల పరిష్కారం, వారి సంక్షేమం కోసం అసోసియేషన్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. జిల్లా కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేసి సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు. సమావేశంలో రాష్ట్ర, ఖమ్మం, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధులు, సూర్యాపేట జిల్లా మ్యారేజ్ బ్యూరో మీడియేటర్లు పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

# గుట్ట మట్టిని గుట్టుచప్పుడు కాకుండా తరలిస్తున్న అక్రమార్కులు







ఎర్రమట్టి అక్రమ రవాణాతో భారీగా సొమ్ము చేసుకుంటున్న దందాగాళ్లు

పగలు రాత్రి తేడా లేకుండా నెగుతున్న ఎర్రమట్టి వ్యాపార

గుట్టలపై మాఫియా కన్ను.. టిప్పర్లలో మట్టి తరలింపు

అనుమతులు లేకుండానే ఎర్రమట్టి తవ్వకాలు స్పందించని అధికారులు

చర్యలు తీసుకోండి.. అక్రమ మట్టి దందా ఆపాలని ఎస్సైకి గతంలో గ్రామస్తులు పిర్యాదు

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట మండలం

అక్రమంగా మట్టిని తరలిస్తూ భారీగా డబ్బు సంపాదించేందుకు అలవాటు పడ్డ అక్రమార్కులు గుట్టలను పిండి చేస్తున్నారు. ప్రొక్లైనర్ల సాయంతో గుట్ట మట్టిని భారీ టిప్పర్ల తరలిస్తూ తమకు ఎవరు అడ్డు చెప్పేవారే లేరు అనే విధంగా వ్యవహరిస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా ఎర్రమట్టి దందా నడుస్తున్న అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఇటీవల చిట్టిగిద్ద రెవిన్యూ పరిధిలోని 510 వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం చిట్టిగిద్ద గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయ సమీపంలో ప్రభుత్వ భూమి ఉంది. దానిని కొందరు రైతులకు ప్రభుత్వం సాగు చేసుకొని జీవనం సాగించామని పట్టా ఇవ్వడం జరిగింది. కానీ సాగు చేయడం చేయకుండా వదిలేశారు. ఆ ప్రభుత్వ భూమి గుట్టపై అక్రమార్కుల కన్ను పడింది. ఇక అంతే గుట్ట మట్టిని భారీ టిప్పర్లలో తరలించి సొమ్ము చేసుకుంటున్నారు.

**టిప్పర్ ఎర్రమట్టి 3 నుంచి 5 వేలు.**

అక్రమాలకు అలవాటు పడ్డ ఎర్రమట్టి వ్యాపారులు సెలవు దినాలే కాకుండా అన్ని రోజుల్లో తమ వ్యాపారాన్ని యదేచ్ఛగా కొనసాగిస్తున్నారు. మండలంలో రెవెన్యూ అధికారులతో ఇబ్బందులు ఉంటాయని గ్రహించిన అక్రమార్కులు సెలవు దినాలతో పాటు ఆదివారాలలో పూర్తి సమయం గుట్ట మట్టి తరలించేందుకు ప్రణాళికలు రచించుకుని ఎర్రమట్టి దందాను నిర్వహిస్తున్నారు. ఒక్కో టిప్పర్ ఎర్రమట్టిని సుమారు 3 నుంచి 5 వేల రూపాయలకు అమ్ముకుంటూ భారీగా సొమ్ము చేసుకుంటున్నట్లు తెలుస్తుంది.

**అధికారుల నిర్లక్ష్యం!**

గత కొన్ని రోజులుగా ఎలాంటి అనుమతులు లేకుండా ఎర్రమట్టి దందాను భారీగా నిర్వహిస్తున్న అక్రమార్కులకు రెవెన్యూ, పోలీస్ అధికారులు సహకరిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. పని దినాలలో కూడా అక్రమార్కులు భారీ టిప్పర్లలో ఎర్ర మట్టిని తరలిస్తున్న రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నట్లు సమాచారం. అంతేకాకుండా రెవెన్యూ అధికారులు లేని సెలవు దినాల్లో పూర్తి సమయం ఎర్రమట్టి తరలింపు చేస్తున్న అక్రమార్కులను పట్టుకునేందుకు పోలీసు అధికారులు సైతం సుముఖత చూపడం లేదని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. స్థానికంగా ఉండి జిపిఓ లు ఎర్రమట్టి తరలింపు పై దృష్టి సారించి సెలవు దినాల్లో సైతం పోలీస్ శాఖ వారికి ఫిర్యాదు అందించాల్సి ఉన్న వారి అడ్రస్ కూడా లేకపోవడం వారి నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. ఇకనైనా అక్రమంగా మట్టి దందా నిర్వహిస్తున్న వారిపై పటిష్ట నిఘా ఉంచి రెవెన్యూ, పోలీస్ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలంటూ మండల ప్రజలు కోరుకుంటున్నారు.


# నవాబు పెట్ మండల కేంద్రంలో. పలు కార్యక్రమాలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న.

కాంగ్రెస్ పార్టీ నవాబుపేట్ మండల అధ్యక్షులు. సామ వెంకట్ రెడ్డి

నవాబు పేట్ సర్పంచ్ గాజుల గూడెం నరసింహారెడ్డి

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం

నవాబుపేట్ మండల కేంద్రంలో నూతనంగా గృహప్రవేశానికి వెళ్లి అక్కడ నుండి చిటిగిద్ద సిల్వర్ కిష్టయ్య ఆటోమొబైల్స్, టైల్స్ అండ్ స్పేర్ పార్ట్స్ షాప్. దానితోపాటు కార్ విల్ అలైన్మెంట్ బ్యాలెన్స్ కార్ వాషింగ్ షాప్ ని ప్రారంభించిన మండల అధ్యక్షులు సామ వెంకట్ రెడ్డి ఆయన మాట్లాడుతూ నవాబుపేట్ మండలంలోని చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంతోపాటు యువతకు స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించే దిశగా ముందుకు సాగాలని తెలియజేశారు. వ్యాపార అభివృద్ధి దినదినం ఎంతో లాభదాయకంగా ఉండే విధంగా చూసుకోవాలని తెలిపారు వ్యాపారస్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# ఆంధ్ర ప్రదేశ్ మంత్రి వాసం శెట్టి సుభాష్ ఆధ్వర్యంలో కొండాపూర్ లో జాబ్ మేళా..

శేరిలింగంపల్లి నేటి శుభోదయ ..

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో లో 05-07-2026 ఆదివారం ఉదయం 10:00 గంటలకు భారీ ప్రజా సమావేశం జాబ్ మేళా టి.ఎస్.ఎం. భిక్షపతి యాదవ్ కృష్ణవేణి ఫంక్షన్ హాల్, 8వ బెటాలియన్ కొండాపూర్ లో అతిరథ మహారధుల తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల కల్పన కోసం జాబ్ మేళా నిర్వహించారు. పెన్షన్లు, ఇళ్ల స్థలాల దరఖాస్తులు, ఈ-శ్రామ్ ఇన్సూరెన్స్ నమోదు, ఇతర సంక్షేమ పథకాలపై దరఖాస్తు లు తీసుకుని అర్హులకు సహాయ సహకారాలు అందిస్తామని మంత్రి తెలిపారు. ప్రజల సమస్యలను స్వీకరించి, సంబంధిత శాఖల ద్వారా పరిష్కార చర్యలు చేపట్టబడతాయని వారు తెలిపారు. 10వ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, బి.టెక్ (ఈసి ఈ/ఈ ఈ ఈ) విద్యార్హత కలిగిన 30 సంవత్సరాల లోపు అభ్యర్థులు తమ రిజ్యూమ్, ఆధార్ కార్డు, విద్యార్హత ధ్రువపత్రాలు ఇతర అవసరమైన పత్రాలతో హాజరు అయ్యి ఇక్కడ కొన్ని ప్రముఖ సంస్థ లలో ఉద్యోగాలకి సెలెక్ట్ అయ్యారు. వారికి మంత్రి చేతులమీదుగా అపాయింట్మెంట్ ఆర్డర్ కాపీ లు అందించారు. తెలుగు దేశం పార్టీ సేవాభావంతో పని చేసే పార్టీ అని ప్రజల అవసరాల ను గుర్తించి వారికి కావాల్సిన సేవలు వారి ముంగిట్లో కీ తీసుకుని వచ్చి సేవ చేయడం అభినందనీయం అని మంత్రి వాసం శెట్టి సుభాష్ ను పలువురు వక్తలు అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బక్కన నర్సింలు, తెలంగాణ బిసి సెల్ అధ్యక్షులు శ్రీపతి సతీష్ కుమార్, పొలంపల్లి అశోక్ ఎస్సీ సెల్ తెలంగాణ అధ్యక్షులు, బి జె పి పార్టీ ఓబీసీ సెల్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రగుడ్ల ప్రభాకర్ యాదవ్, రంగా రెడ్డి జిల్లా బిజెపి పార్టీ వైస్ ప్రెసిడెంట్ ఎం.అనిల్ గౌడ్, రామ్ జనసేన, కోట తాతబ్బాయి పి ఎస్ ఈ సొసైటీ చైర్ పర్సన్, ఇళ్ల వినోద్ వి వి ఈ ట్రాన్స్ఫార్మర్స్ మేనేజింగ్ డైరెక్టర్ , వల్లరాపు శ్రీనివాస్ సికింద్రాబాద్ టీడీపీ ఇంచార్జ్ తదితరులు పాల్గొన్నారు.





# శాంతినగర్ లో శ్రీని ఉడిపి కేఫ్ ఘనంగా ప్రారంభం

వనస్థలిపురం,నీలగిరి వార్త జూలై 5, :

భాగ్యలతలో శ్రీని ఉడిపి కేఫ్ను ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి మాజీ కౌన్సిలర్ రోహిత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కేఫ్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా రోహిత్ రెడ్డి మాట్లాడుతూ, పరిశుభ్రతతో కూడిన నాణ్యమైన ఆహారాన్ని ప్రజలకు అందించడం అభినందనీయమని అన్నారు. వ్యాపార రంగంలో ముందుకు సాగుతూ వినియోగదారుల విశ్వాసాన్ని సంపాదించాలని ఆకాంక్షించారు. స్థానికులకు రుచికరమైన, నాణ్యమైన ఆహారాన్ని అందిస్తూ సంస్థ మంచి పేరు తెచ్చుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు. కేఫ్ నిర్వాహకులు శ్రీనివాసు, అశ్విని మాట్లాడుతూ, తమ వద్ద అన్ని రకాల టిఫిన్ పదార్థాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఇడ్లీ, ఉప్మా, వడ, బోండా, దోశ, పూరీతో పాటు రోటి,రైస్ వంటి వంటకాలను పరిశుభ్రమైన, నాణ్యమైన పదార్థాలతో తయారు చేసి సరసమైన ధరలకు అందిస్తున్నామని చెప్పారు. ఒకసారి తమ కేఫ్కు విచ్చేసి రుచికరమైన వంటకాలను ఆస్వాదించాలని పరిసర కాలనీల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, వ్యాపారవేత్తలు, కాలనీవాసులు, బంధుమిత్రులు పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.




# సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూలై 05 నీలగిరివార్త :

స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఎస్బిఐ) బ్యాంకు మాదిరిగానే సింగరేణి వ్యాప్తంగా యూనియన్ బ్యాంక్ లలో, ఇతర బ్యాంకు లలో ఖాతాలు కలిగి ఉన్న సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు సైతం 50 లక్షల నుండి 30 లక్షల వరకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని తెలంగాణ సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య కోరారు. ఆదివారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ, అన్ని బ్యాంకులలో సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు ప్రమాద బీమా కల్పించాల్సిందిగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, సింగరేణి సిఎండి, డైరెక్టర్ పా లను కోరారు. సింగరేణి వ్యాప్తంగా ఉన్న ఎస్బిఐ బ్యాంక్ ఖాతాదారుల మాదిరిగానే యూనియన్ బ్యాంకు, ఇతర బ్యాంకులలో వేలాది మంది సింగరేణి విశ్రాంత ఉద్యోగులు ఖాతాలు కలిగి ఉన్నారని, వారికి సైతం 50 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించినట్టయితే, వారి కుటుంబాలను సైతం ఆదుకున్న వారు అవుతారని, కొండంత ఆసరా కలుగుతుందని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షుడు ఏ గంగయ్య, ప్రధాన కార్యదర్శి పూదరి నర్సయ్య, గౌరవ అధ్యక్షులు రాళ్ళబండి రాజన్న, కార్యదర్శి పోతరాజుల చంద్రయ్య , నాయకులు మునిశెట్టి ధర్మారావు, ఎం రాంబాబు, ఎల్ లచ్చన్న, ఏ రామన్న, చల్లా రాజిరెడ్డి, ఎల్ శంకర్ రావు, పి నారాయణ, గూడ శంకర్, శేషాంక్ రావు, జి బక్కయ్య, ఎం రాజేశ్వర్ రావు, ఎస్ భూమన్న లు పాల్గొన్నారు.




# మగ్గం వర్క్ చేస్తూ ఆర్థికంగా ఎదగాలి

తహసిల్దార్ సువర్ణ


కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో గల కెనరా బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ అర్సెటి ఆధ్వర్యంలో 31 రోజుల పాటు జరిగిన శిక్షణ కార్యక్రమం నేడు జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అసురుల్లాబాద్ మండల తహసిల్దార్ సువర్ణ హాజరై మాట్లాడుతూ నెల రోజులపాటు నేర్చుకున్న మగ్గం వర్క్ శిక్షణ మీ జీవితాల్లో ఆర్థికంగా ఎదగడానికి దోహదపడుతుందన్నారు. శిక్షణ పొందిన అభ్యర్థులకు ధ్రువపత్రాలను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ అమర్ సింగ్, డిపిఎం రాజయ్య, ఆర్వో స్వామి, అధ్యాపకులు సూర్య తేజ, జీవన్ నాయక్, డిఎస్టి వాసవి, సార్థిక, శ్రీకాంత్ పాల్గొన్నారు.



## షాద్‌నగర్ చౌరస్తా విస్తరణకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మంత్రి వాకిటి శ్రీహరికి వినతిపత్రం అందించిన ఆర్.ఎన్. రాము

**షాద్‌నగర్, ( నీలగిరి వార్త ప్రతినిధి)షాద్ నగర్**



జూలై 5: షాద్‌నగర్ ప్రధాన చౌరస్తా విస్తరణ పనులను అత్యవసరంగా చేపట్టి ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతూ సామాజిక కార్యకర్త ఆర్.ఎన్. రాము షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరిలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్.ఎన్. రాము మాట్లాడుతూ, షాద్‌నగర్ ప్రధాన చౌరస్తాలో రోజురోజుకు వాహనాల రద్దీ పెరగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తరచూ ట్రాఫిక్ జామ్‌లు, రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో చౌరస్తా విస్తరణ అత్యవసరమని పేర్కొన్నారు. పాత జాతీయ రహదారి--లో ఉన్న ఈ కీలక కూడలిని విస్తరించడం ద్వారా ట్రాఫిక్ సమస్య తగ్గడంతో పాటు ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించవచ్చని వినతిపత్రంలో వివరించారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మంత్రి వాకిటి శ్రీహరి సమస్యను పరిశీలించి సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## షాద్‌నగర్ చౌరస్తాలో హోర్డింగ్స్‌తో ట్రాఫిక్‌కు ఆటంకం

### విగ్రహాల ఎదుట భారీ ఫ్లెక్సీలతో ప్రమాదాలకు ఆహ్వానం.. అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజల విజ్ఞప్తి

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

షాద్‌నగర్, జూలై 5: ఇప్పటికే ట్రాఫిక్ సమస్యతో సతమతమవుతున్న షాద్‌నగర్ ప్రధాన చౌరస్తాలో విగ్రహాల ఎదుట భారీ ఫ్లెక్సీలు, హోర్డింగ్స్ ఏర్పాటు చేయడం వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జన్మదినాలు, వివాహ వార్షికోత్సవాలు, షాపుల ప్రారంభోత్సవాలు, రాజకీయ కార్యక్రమాల ప్రచారం కోసం విగ్రహాల ముందు భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం వల్ల రహదారి స్పష్టంగా కనిపించక ప్రమాదాల ముప్పు పెరుగుతోందని వారు పేర్కొంటున్నారు. దీంతో ట్రాఫిక్ నియంత్రణలో పోలీసులకు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని అంటున్నారు. ప్రజల ప్రాణాల కంటే ప్రచార ఆర్భాటాలకు ప్రాధాన్యం ఇవ్వడం సరికాదని, రహదారి భద్రతకు ఆటంకం కలిగించే విధంగా ఫ్లెక్సీలు, హోర్డింగ్స్ ఏర్పాటు చేయకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. అలాగే, షాద్‌నగర్ ప్రధాన చౌరస్తా విస్తరణ పనులను త్వరితగతిన చేపట్టి పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.




## వంగవీటి రంగా ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలి ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : కొవ్వూరు మండలం ధర్మవరం గ్రామంలో స్వర్గీయ వంగవీటి మోహన్ రంగ 79 వ జయంతి సందర్భంగా శనివారం రాత్రి వంగవీటి మోహనరంగా విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వేంకటేశ్వర రావు, రాధారంగా మిత్రమండలి అధ్యక్షులు వంగవీటి శంతనకుమార్ మరియు చారిటబుల్ ట్రస్టు చైర్మన్ తాళ్ళపాలెం బుజ్జిలతో కలిసి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వంగవీటి రంగా ఒక కులానికి పరిమితమైన నాయకుడు కాదని, కులమతాలకు అతీతంగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాడిన గొప్ప యోధుడని కొనియాడారు. రంగా పోరాట స్ఫూర్తిని, ఆయన ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం వంగవీటి శంతనకుమార్ మాట్లాడుతూ, రంగా మృతి చెంది ఏళ్లు గడుస్తున్నా ప్రజల గుండెల్లో ఆయన స్థానం చెక్కుచెదరలేదని, పదిమందికి సాయం చేయాలన్న ఆయన ఆశయాన్ని అందరం కొనసాగించడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. విగ్రహ దాత తాళ్ళపాలెం బుజ్జి మాట్లాడుతూ, రాధా రంగా మిత్రమండలి ద్వారా చారిటబుల్ ట్రస్టు స్థాపించి నిరంతరం సేవా కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జి. శ్రీనివాసనాయుడు, జనసేన కొవ్వూరు, గోపాలపురం ఇంచార్జిలు టి.వి. రామారావు, దొడ్డిగర్ల సువర్ణరాజు, కాపు జేఏసీ వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి తోట రామకృష్ణ, బండి పట్టాభిరామారావు, డాక్టర్ ముళ్ళపూడి రాజేంద్రప్రసాద్, రాధారంగా మిత్రమండలి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల అధ్యక్షులు పచ్చాల కృష్ణ, చిట్యాల రవి పాల్గొన్నారు. కార్యక్రమ నిర్వహణలో ధర్మవరం గ్రామ రంగా యూత్ సభ్యులు మేకా నాగేశ్వరరావు, కొత్తపల్లి శ్రీనివాసరావు, కాపకాయల సతీష్, చీకట్ల శ్రీకాంత్, మేకా మణికంఠ, పోలిశెట్టి గణపతి, పోలిశెట్టి నేతాజీలు కీలక పాత్ర పోషించారు.





## యువత కొత్త ఆలోచనలతో వ్యాపార రంగంలో ఎదగాలి

### ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

### డి.ఎన్ స్పోర్ట్స్ అండ్ స్టేషనరీ స్టోర్ ని ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

షాబాద్ మండల కేంద్రంలో ఉత్తరాస్ పల్లి గ్రామ యువకులు దినేష్ కుమార్ ఏర్పాటు చేసిన డి.ఎన్ స్పోర్ట్స్ అండ్ స్టేషనరీ స్టోర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,స్టోర్ యజమాన్యానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. వ్యాపారంలో విజయవంతంగా ముందుకు సాగాలని,ఈ సంస్థ స్థానిక ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తూ మంచి పేరు సంపాదించాలని ఆకాంక్షించారు. యువతకు అవసరమైన క్రీడా సామగ్రి, స్టేషనరీ వస్తువులు ఒకే చోట అందుబాటులోకి రావడం సంతోషకరమని ఎమ్మెల్సీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొందుర్గు మాజీ జెడ్పిటిసి తనయుడు రామకృష్ణ, మహాదేవపూర్ సర్పంచ్ అనూష రవీందర్ రెడ్డి,ఉత్తరాస్ పల్లి ఉపసర్పంచ్ హలీం,మాజీ సర్పంచ్ హరినాయక్, యువనాయకులు సంజీవ రెడ్డి, అనుమారి రాజు,రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు..



## చందానగర్ ఘనంగా ఆర్ కె కలెక్షన్స్ లేడీస్ వస్త్ర వ్యాపార సంస్థ ప్రారంభం..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ పరిధిలోని గంగారం లో ఆర్ కె కలెక్షన్స్ లేడీస్ వస్త్ర వ్యాపార కేంద్రం ను ఆదివారం రోజు ఉదయం ఘనంగా ప్రారంభించారు. నూతన బ్రాంచి ని ఆర్ కె కలెక్షన్స్ అధినేతల చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ఆరంభించిన సందర్భంగా యాజమాన్యం, సెల్స్ ప్రతినిధులు మాట్లాడుతూ మహిళలకి అన్ని రకాల ఆధునిక చీరలు అందుబాటులో లేటెస్ట్ డిజైన్లు అందించడం మా ఆర్ కె కలెక్షన్స్ ప్రత్యేకత అని ఓపెనింగ్ సందర్భంగా ప్రత్యేక ఆఫర్లు మీకు అందుబాటులో ఉన్నాయని ఈ అవకాశాన్ని మహిళలు వినియోగించుకోవాలని తెలియజేశారు. ఆదివారం రోజు కావడం తో మహిళలు పెద్ద ఎత్తున షాప్ కి విచ్చేసి తమకి కావలసిన ఆధునిక డిజైన్ చీరలను పెద్ద ఎత్తున ఖరీదు చేశారు.




## ఇందిరమ్మ రాజ్యంలో పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు ఒక వరం

### పుల్ మామిడి గ్రామంలో ఇందిరమ్మ నూతన గృహప్రవేశం చేసిన నవాబుపేట్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సామ వెంకట్ రెడ్డి

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట మండలం**

నవాబుపేట్ మండల కేంద్రంలోని గ్రామంలో తెలుగు బాలమని, అనంతయ్య నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ గృహప్రవేశానికి ముఖ్య అతిథులుగా. నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సామ వెంకటరెడ్డి పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ.సీఎం రేవంత్ రెడ్డి మాట ఇచ్చిన ప్రకారం ప్రతి గ్రామంలో పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఉండడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద అర్హులైన పేదలకు సొంత స్థలం ఉంటే ఐదు లక్షల రూపాయలతో ఇల్లు నిర్మించుకోవడం జరుగుతుందని తెలిపారు స్థలం లేని వారికి ఉచిత స్థలంతో పాటు ఐదు లక్షల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందిస్తుంది ఈ పథకానికి సంబంధించి పూర్తిగా అర్హులై ఉండాలని తెలిపారు సొంత ఇల్లు లేని నిరుపేదలకు ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు శాశ్వత గృహాలను అందించడమే ఈ ఈ పథకం వర్తిస్తుంది సొంత స్థలం ఉన్నవారికి ఇండ్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వ ఆర్థిక సాయం కింద ఐదు లక్షల వరకు ఆర్థిక సాయం అందిస్తుందన్నారు ఉచితంగా స్థలం కేటాయించడంతోపాటు ఇల్లు కట్టుకోవడానికి కూడా ప్రభుత్వం సహాయపడుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సామ వెంకటరెడ్డి తెలియజేశారు. లబ్ధిదారుడు తప్పనిసరిగా తెలంగాణ రాష్ట్రంలో శాశ్వత నివాసి ఉండాలి దళితులకు గిరిజనులకు మైనార్టీలకు బలహీన వర్గాలకు ప్రాథమిక ఉంటుంది లబ్ధిదారుల కుటుంబానికి భారతదేశంలో ఎక్కడ శాస్త్ర నివాసం గృహం ఉండకూడదు ఇందిరమ్మ ఇల్లు పేదవారికి ఒక వరం అని తెలిపారు ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు ఉండడమే కాంగ్రెస్ ప్రభుత్వం కళాని అన్నారు ఈ కార్యక్రమంలో. జిల్లా ప్రధాన కార్యదర్శి మాజీ మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య, మండల ఉపాధ్యక్షులు సామ ప్రభాకర్ రెడ్డి, ఫుల్ మామిడి గ్రామ సర్పంచ్ దాన నర్సింలు, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ సంస్కృతి స్కూల్ కరస్పాండెంట్ కరణం రఘు, పులిమామిడి ఇందిరమ్మ కమిటీ మెంబర్ తెలుగు శ్రీనివాస్, నాయకులు. పి ప్రభాకర్ రెడ్డి,గోపాల్ రెడ్డి, అమర్, తెలుగు రుక్కయ్య కుటుంబ సభ్యులు, రవి, నర్సింలు, ఉదయ్ కుమార్, సత్యనారాయణ, రఘుపతి, మల్లేశం, రాజు, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.





## వంగవీటి రంగా ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలి ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : కొవ్వూరు మండలం ధర్మవరం గ్రామంలో స్వర్గీయ వంగవీటి మోహన్ రంగ 79 వ జయంతి సందర్భంగా శనివారం రాత్రి వంగవీటి మోహనరంగా విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వేంకటేశ్వర రావు, రాధారంగా మిత్రమండలి అధ్యక్షులు వంగవీటి శంతనకుమార్ మరియు చారిటబుల్ ట్రస్టు చైర్మన్ తాళ్ళపాలెం బుజ్జిలతో కలిసి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వంగవీటి రంగా ఒక కులానికి పరిమితమైన నాయకుడు కాదని, కులమతాలకు అతీతంగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాడిన గొప్ప యోధుడని కొనియాడారు. రంగా పోరాట స్ఫూర్తిని, ఆయన ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం వంగవీటి శంతనకుమార్ మాట్లాడుతూ, రంగా మృతి చెంది ఏళ్లు గడుస్తున్నా ప్రజల గుండెల్లో ఆయన స్థానం చెక్కుచెదరలేదని, పదిమందికి సాయం చేయాలన్న ఆయన ఆశయాన్ని అందరం కొనసాగించడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. విగ్రహ దాత తాళ్ళపాలెం బుజ్జి మాట్లాడుతూ, రాధా రంగా మిత్రమండలి ద్వారా చారిటబుల్ ట్రస్టు స్థాపించి నిరంతరం సేవా కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జి. శ్రీనివాసనాయుడు, జనసేన కొవ్వూరు, గోపాలపురం ఇంచార్జిలు టి.వి. రామారావు, దొడ్డిగర్ల సువర్ణరాజు, కాపు జేఏసీ వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి తోట రామకృష్ణ, బండి పట్టాభిరామారావు, డాక్టర్ ముళ్ళపూడి రాజేంద్రప్రసాద్, రాధారంగా మిత్రమండలి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల అధ్యక్షులు పచ్చాల కృష్ణ, చిట్యాల రవి పాల్గొన్నారు. కార్యక్రమ నిర్వహణలో ధర్మవరం గ్రామ రంగా యూత్ సభ్యులు మేకా నాగేశ్వరరావు, కొత్తపల్లి శ్రీనివాసరావు, కాపకాయల సతీష్, చీకట్ల శ్రీకాంత్, మేకా మణికంఠ, పోలిశెట్టి గణపతి, పోలిశెట్టి నేతాజీలు కీలక పాత్ర పోషించారు.



# ఓటర్ల జాబితా 'సర్' ప్రక్రియలో బీసీ మేధావులు, విద్యావంతులు భాగస్వాములు కావాలి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

బడుగుల ఓట్లు తొలిగిపోకుండా బీసీ సంఘాలు అప్రమత్తంగా ఉండాలి: పొలాస నరేందర్ విజ్ఞప్తి నిరక్షరాస్యులు, వలస కార్మికులు ఓటు హక్కు కోల్పోకుండా చూడాలి: బీసీ సాధికారిత సంఘం ఉత్తర తెలంగాణ జిల్లాల బీసీ సాధికారిత సంఘం ఇంచార్జ్ పొలాస నరేందర్ రాష్ట్రంలో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక విస్తృత సవరణ (సర్) ప్రక్రియలో అట్టడుగు, బడుగు బలహీనవర్గాలకు చెందిన నిరక్షరాస్యుల ఓట్లు తొలిగిపోకుండా బీసీ సంఘాలు అప్రమత్తంగా ఉండాలని ఉత్తర తెలంగాణ జిల్లాల బీసీ సాధికారిత సంఘం ఇంచార్జ్ పొలాస నరేందర్ విజ్ఞప్తి చేశారు. నిరక్షరాస్యులు, వృద్ధులు, నిరుపేదలు, రోజువారీ కూలీలు, వలస కార్మికులు, కర్షకులు ఈ ప్రక్రియలో ఓటు హక్కు కోల్పోకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.ప్రభుత్వ పరంగా నియమించిన బీఎల్ఓ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులైన బీఎల్ఏ లతో పాటు బీసీ సాధికారిత సంఘాలు కూడా ఈ 'సర్' ప్రక్రియలో భాగస్వాములు కావాలని నరేందర్ కోరారు. సబ్బండ వర్గాలకు ఓటుపై అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు లభించేలా కీలక పాత్ర పోషించాలన్నారు.ఈ ప్రక్రియ పటిష్టంగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా సాగేందుకు బీసీ విద్యావంతులు, మేధావులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.దేశంలో ప్రతి పౌరుడికి ఒకే ఓటు ఉండాలని, డబుల్ ఓట్లు, చనిపోయిన వారి ఓట్లను తొలగించడంతో పాటు కొత్త ఓటర్ల నమోదు, తప్పుల సవరణల కోసం ఎన్నికల సంఘం చేపట్టిన ఈ "సర్" ప్రక్రియను బీసీ సాధికారిత సంఘం స్వాగతిస్తోందని ఆయన తెలిపారు.ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం గత నెల 25 నుంచి ఈ నెల 24 వరకు ఓటర్ల గణన ప్రక్రియ




జరుగుతుందన్నారు జూలై 31న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురిస్తారని, ఆ ముసాయిదాపై అభ్యంతరాలు, దరఖాస్తులను జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు స్వీకరిస్తారని పేర్కొన్నారు. నోటీసుల జారీ, విచారణ, ఎన్యుమరేషన్, ఫారాల పరిష్కారం జూలై 31 నుంచి సెప్టెంబర్ 28 వరకు కొనసాగుతుందని, అక్టోబర్ 1న తుది ఓటర్ల జాబితాను ప్రచురిస్తారని వివరించారు. రాష్ట్రంలోని బీసీ నేతలు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పర్యటించి అర్హులైన యువతీ యువకులు, శ్రామిక వర్గాల వారందరి పేర్లు ఓటర్ల జాబితాలో ఉండేలా చొరవ చూపాలని పొలాస నరేందర్ కోరారు.

# ఎల్లారెడ్డిలో జూదంపై పోలీసుల ఉక్కుపాదం

**జూదం గెలిపించేది డబ్బు కాదు... ఓడిపోయేది జీవితం**

**యువత జూదానికి దూరంగా ఉండాలి... లక్ష్యాల వైపు అడుగులు వేయాలి**

**జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం రాత్రి విశ్వసనీయ సమాచారం మేరకు ఎల్లారెడ్డి యస్ఐ ఆధ్వర్యంలో పోలీసులు దాడి నిర్వహించి, అక్రమంగా జూదం (గేమింగ్) ఆడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు.దాడిలో నిందితుల వద్ద నుంచి రూ. 21,350/– నగదుతో పాటు 5 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి సంబంధిత చట్టాల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎల్లారెడ్డి పోలీసులు తెలిపారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ,"జూదం అనేది కేవలం చట్టవిరుద్ధమైన చర్య మాత్రమే కాదు... అది కుటుంబాలను, భవిష్యత్తును, వ్యక్తిత్వాన్ని నాశనం చేసే ప్రమాదకరమైన వ్యసనం. సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో జూదానికి అలవాటు పడిన వారు చివరకు అప్పులపాలై కుటుంబాల్లో కలహాలు, ఆర్థిక ఇబ్బందులు, మానసిక ఒత్తిళ్లు ఎదుర్కొంటున్నారు. కష్టపడి సంపాదించిన ఒక్క రూపాయి విలువ, జూదంలో గెలిచే వెయ్యి రూపాయల కంటే ఎంతో గొప్పది. యువత తమ సమయాన్ని విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, క్రీడలు మరియు సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలపై వెచ్చించి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలి. చట్టవిరుద్ధ మార్గాలు ఎప్పటికీ శాశ్వత విజయాన్ని ఇవ్వవు. నిజాయితీ, కృషి, క్రమశిక్షణ మాత్రమే జీవితాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్తాయి." అని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర అన్నారు.జూదం, గేమింగ్ వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాల్లో పాల్గొనడం నేరమని, ఇటువంటి కార్యకలాపాలపై సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్–100కు సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమాజాన్ని వ్యసనాల బారిన పడకుండా కాపాడటంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని ఆయన పిలుపునిచ్చారు.




# శ్రీ శృంగేరి శారద పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి స్వామిని దర్శించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర పర్యటనలో బాగంగా ఖమ్మం జిల్లా కేంద్రంలో పర్యటిస్తున్న జగద్గురు దక్షిణ నమ్నాయ శ్రీ శృంగేరి శారద పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విధుషేఖర భారతి స్వామి ని రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిసి స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు.. స్వామి ఆశీర్వాదం అందజేసి అమ్మవారి ప్రతిమను విప్ కి అందజేశారు..ఈ కార్యక్రమంలో వారి వెంట తెలంగాణ రాష్ట్ర శృంగేరి పీఠం బాధ్యులు వ్యాసోజుల రాధాకృష్ణా ఉన్నారు ఆలయం సంబంధించిన విషయాలు గురించి మాట్లడిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు





# ఎదురుగట్ల ఎల్లమ్మ టెంపుల్ రోడ్డు నిర్మాణానికి 20 లక్షలు మంజూరు

**చేసిన ప్రభుత్వ విప్ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు సహకరించిన రూరల్ మండల అధ్యక్షులు సోయినేని కరుణాకర్ కు కృతజ్ఞతలు**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



పొన్నం మల్లేశం గౌడ్ గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షులు

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలంలోని ఎదురుగట్ల ఎల్లమ్మ టెంపుల్ రోడ్డు నిర్మాణానికి 20 లక్షల రూపాయలు మంజూరు చేసిన ప్రభుత్వ విప్ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు ఇందుకు సహకరించిన రూరల్ మండల అధ్యక్షులు సోయినేని కరుణాకర్ కి కృతజ్ఞతలు ఈ రోడ్డు ఎల్లమ్మ టెంపుల్ కు స్మశాన వాటికకు బతుకమ్మ తేప్ప మరియు కళ్ళు మండువా మరియు వ్యవసాయ భూములకు వెళ్లడానికి చాలా ఏళ్ల నుండి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము ఈరోజు ఆది శ్రీనివాస్ మంజూరీ చేపించడం చాలా సంతోషం అని గ్రామ ప్రజలు వ్యక్తం చేస్తున్నారు మరియు కృతజ్ఞతలు తెలిపారు.

# దేశవ్యాప్తంగా ఉన్న జర్నలిస్ట్ లకు సుప్రీం కోర్ట్ గుడ్ న్యూస్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



పెన్ను పట్టిన,వీడియో కెమెరా పట్టి తమ విధులు రోజు వారి వార్త, న్యూస్ ప్రసారాలు నిర్వహిస్తున్నా వారందరు జర్నలిస్టులే. .సుప్రీం కోర్ట్ ఇకపై కావాలనే కక్ష్య తో రాజకీయ నాయకులు,అక్రమ సంపాదన దందాలు చేసే వారు,వివిధ ప్రభుత్వ శాఖల్లో అవినీతి అక్రమాలకు పాల్పడే వాళ్ళ బాగోతలపై నిజాలను నిర్భయంగా వార్త రాసిన, న్యూస్ ప్రసారాలు చేసిన జర్నలిస్ట్ లపై అక్రమ కేసులు చెల్లనేరావు:సుప్రీం కోర్ట్ శాటిలైట్ ఛానెల్స్, యూట్యూబ్ న్యూస్ ఛానెల్స్,ప్రింట్ మీడియా సంస్థల్లో పని చేసే జర్నలిస్ట్ లు ఆయా సంఘాల్లో సభ్యత్వం ఉన్న వారు అక్రమ కేసుల లేక నిజ నిరూపణ కేసుల అనేది ఆయా సంఘాల ద్వారా పరిష్కారం కొరకు 7రోజుల్లో నిర్ణయం తీసుకున్నే హక్కులు జర్నలిస్ట్ సంఘాలకే ఉంటుందని,వాళ్ళను కాదని అక్రమ కేసులు పెట్టిన వాళ్ళపై,అట్టి పోలీస్ లపై వేట తప్పదు:సుప్రీం కోర్ట్.

# వేములవాడలో ఘనంగా అంబేద్కర్ సంఘం బోనాల ఉత్సవం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

ఊరేగింపులో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ పోచమ్మ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి పుల్కం రాజు సంప్రదాయ బోనాలతో తరలివచ్చిన మహిళలు వేములవాడలో ఆధ్యాత్మిక శోభ రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ బోనాల మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్థానిక కౌన్సిలర్లు కుమ్మరి శంకర్, కుమ్మరి శిరీష--శ్రీనివాస్, అంబేద్కర్ సంఘం ప్రతినిధులతో కలిసి ఆయన బోనాల ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుల్కం రాజు వార్డు ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ.. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. పాడిపంటలు సమృద్ధిగా పండాలని, పశుసంపద వృద్ధి చెంది, పట్టణంలో శాంతి, సుభిక్షాలు నెలకొనాలని అమ్మవారిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. ఈ వేడుకల్లో మహిళలు సాంప్రదాయబద్ధంగా బోనాలతో పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. స్థానిక భక్తులు, అంబేద్కర్ సంఘం సభ్యులు ఉత్సాహంగా పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తుమ్ మధు, ఏఎంసీ వైస్ చైర్మన్, కనికరపు రాకేష్ స్థానిక నాయకులు, వార్డు ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# ఏన్గల్ లో అకాల మరణం చెందిన వార్డు సభ్యుడు రవి కుటుంబాన్ని పరామర్శించిన నాగబెల్లి జ్యోతి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

నాగబెల్లి జ్యోతి వ్యవస్థాపక అధ్యక్షులు, తెలంగాణ వార్డు మెంబర్స్ ఫోరం

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం ఎనగల్ గ్రామంలో ఇటీవల అకాల మరణం చెందిన వార్డు సభ్యుడు రవి కుటుంబాన్ని తెలంగాణ వార్డు మెంబర్స్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు నాగబెల్లి జ్యోతి ఆదివారం పరామర్శించారు రవి కుటుంబ సభ్యులను ఓదార్చిన ఆమె, వారి బాధలో తెలంగాణ వార్డు మెంబర్స్ ఫోరం పూర్తి స్థాయిలో భాగస్వామిగా ఉంటుందని భరోసా కల్పించారు.

ఈ సందర్భంగా రవి కుటుంబానికి తక్షణ అవసరాల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం నాగబెల్లి జ్యోతి మాట్లాడుతూ.. ప్రజాసేవకు అంకితమైన వార్డు సభ్యుల కుటుంబాలను ఆదుకోవడం మనందరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు.ప్రజల ఆశీస్సులతో ఎన్నికై గ్రామాభివృద్ధికి కృషి చేసిన వార్డు సభ్యుల సేవలను ఎప్పటికీ మరువలేము. వార్డు సభ్యుల గౌరవం, హక్కులు మరియు సంక్షేమం కోసం తెలంగాణ వార్డు మెంబర్స్ ఫోరం నిరంతరం పోరాడుతూనే ఉంటుంది. ఏ ఆపద వచ్చినా రాష్ట్రంలోని వార్డు సభ్యులు, వారి కుటుంబాలకు ఫోరం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుంది.నాగబెల్లి జ్యోతి, వ్యవస్థాపక అధ్యక్షులు, తెలంగాణ వార్డు మెంబర్స్ ఫోరం

రవి కుటుంబానికి ఈ కష్ట సమయంలో అండగా నిలబడిన ప్రతి ఒక్కరికి ఆమె పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.హాజరైన ముఖ్య నాయకులు:

ఈ పరామర్శ కార్యక్రమంలో తెలంగాణ వార్డు మెంబర్స్ ఫోరం రాష్ట్ర ముఖ్య నాయకులు:బొమ్మినేని రాకేష్ రెడ్డిశ్రీరంగం సాగర్నాగవెల్లి మహేష్

బైరు కిషోర్ కుమార్

వీరితో పాటు స్థానిక వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు మరియు పలువురు గ్రామస్థులు పాల్గొని రవి చిత్రపటానికి నివాళులర్పించి, ఆయన కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.





# కాలనీల అధ్యక్షుడు కర్నె రవీందర్ ఆదేశాల మేరకు.

శ్రీ వెంకటేశ్వర కాలనీ అధ్యక్షుడు శ్రీనివాస గుప్త ఆధ్వర్యంలో.

మామునూరు పోలీస్ స్టేషన్ లో బాధ్యతలు చేపట్టిన హరి శంకర్ గుప్తాను శాలువాతో సత్కరించారు.

**వరంగల్ సిటీ నీలగిరి వార్త**

ఆదివారం శ్రీ వెంకటేశ్వర కాలనీ అధ్యక్షుడు శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో మామునూర్ ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత హరి శంకర్ గుప్తా కి కాలనీలో అధ్యక్షుడు రవీందర్ సూచనలు ఎస్ఐ కి శాలువతో సత్కరించి స్వీట్ తినిపించినారు. ఈ కార్యక్రమంలో కాలనీ ముఖ్య నాయకులు రంగరాజ్ క్రాంతి కుమార్, ప్రహ్లాద రావు, కుమార్ స్వామి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కన్నేపల్లి పంప్ హౌస్ పర్యటన సందర్భంగా.

నగరంలోని 40వ డివిజన్ కు సంబంధించిన బిఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

బి ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు కన్నె పల్లి పంప్ హౌస్ ను పరిశీలించడానికి వెళ్తుంటే పోలీసులు అడ్డు తగిలి అక్కడి పోకుండా వారి కాన్వాయ్ ని అడ్డుకోవడం వారికి సంఘీభావంగా వెళ్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం కాంగ్రెస్ పార్టీ చేతగానితనానికి నిదర్శనమని బి ఆర్ఎస్ పార్టీ నాయకులు40 డివిజన్ మాజీ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు విసుగు చెంది బి ఆర్ఎస్ పార్టీ పట్ల ప్రజలు మొగ్గుచూపి జై కొడుతుంటే తట్టుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వం తమ పని అయిపోయిందని రాష్ట్ర ప్రభుత్వం అడ్డదారులు తొక్కుతూ అక్రమంగా అరెస్టులకు పాటుపడుతుందన్నారు ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ అవినీతిని పరిపాలన విధానాన్ని నిలదీయడానికి ప్రతి ఒక్కరికి హక్కు ఉందన్నారు అక్రమంగా అరెస్టు చేసి కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తే ఎవరు భయపడార న్నారు ఆదివారం రోజున ఉదయం 6 గంటలకే మిల్స్ కాలనీ సీఏ కర్ర స్వామి ఆధ్వర్యంలో ఇండ్ల వద్ద బి ఆర్ ఎస్ పార్టీ40 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మరుపల్ల రవి నాయకులు అంకం దేవానంద్ శెట్టి మోహన్ కెంచ ఆనంద్ లను కన్నె పెల్లికి వెళ్లకుండా ముందస్తుగా అరెస్టు చేసి వ్యక్తిగత పూచితో విడుదల చేశారు.



# ఘనంగా కొల్లూరి రిషి నంద్ 33వ జయంతి వేడుకలు.

పిల్లలకు స్టేషనరీ పండ్లు , పేద మహిళకు బియ్యం బస్తా తో పాటు ఆర్థిక సాయం అందించిన.

రిషి నంద్ ట్రస్ట్ చైర్మన్ కొల్లూరి యోగానంద్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ నగరంలోని రంగసాయిపేటకు చెందిన భారతీయ జనతా పార్టీ సాంస్కృతిక విభాగం కన్వీనర్, బిజెపి రాష్ట్ర నాయకులు కొల్లూరి యోగానంద్ కుమారుడు కొల్లూరి రిషినంద్ 33వ జయంతి కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా 50 మంది పిల్లలకు నోట్ బుక్స్ తో పాటు కంపాస్ బాక్స్, ఇతర స్టేషనరీ, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యోగానంద్ మాట్లాడుతూ రంగసాయిపేట లోని మద్దెలకుంట స్మశాన వాటికలో శివుడు, సత్య హరిశ్చంద్రుని విగ్రహాలను రిషి నందు మెమోరియల్ ట్రస్టు ద్వారా స్థాపించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివకుమార్, రచన శ్రీ, స్వరూప, రామ్ చరణ్, సాయి తరుణ్, మాచర్ల చిన్నారావు, మాచర్ల దీన్ దయాల్, మేకల లింగమూర్తి, ఆమంచ సంతోష్, కొడిపాక సందీప్, కొల్లూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.





# పదవీ విరమణ అనేది సేవలకు ముగింపు కాదు.. సమాజ సేవకు కొత్త అధ్యాయం.

పదవీ విరమణ ఆత్మీయ సదస్సులో పాల్గొన్న.

వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చిల్పూర్‌లో స్కూల్ అసిస్టెంట్ (ఎస్ఏ)గా సేవలందించి పదవీ విరమణ పొందిన జుబేదా హుస్సేన్ సన్మానార్థం ఏర్పాటు చేసిన ఆత్మీయ సదస్సు కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమైందని అన్నారు. ఎన్నో సంవత్సరాల పాటు అంకితభావంతో విద్యా సేవలందించి, వేలాది మంది విద్యార్థులకు మార్గదర్శకత్వం వహించిన జుబేదా హుస్సేన్ సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు.పదవీ విరమణ అనేది సేవలకు ముగింపు కాదని, సమాజానికి తమ అనుభవాన్ని పంచుకుంటూ మరింత సేవ చేసే కొత్త అధ్యాయానికి నాంది అని " ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. ప్రతి ఒక్కరూ "పే బ్యాక్ టు సొసైటీ" అనే భావనను అలవర్చుకొని, సమాజానికి తమ వంతు సేవ చేయాలని పిలుపునిచ్చారు. జుబేదా హుస్సేన్ వారి కుటుంబ సభ్యులు తమకు అత్యంత ఆత్మీయులని తెలిపారు.జుబేదా హుస్సేన్ మత సామరస్యానికి ప్రతీకగా ప్రతి ఏడాది వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తూ సామాజిక ఐక్యతను చాటుతున్నారని పేర్కొన్నారు. "చరిత్ర కాంగ్రెస్‌ది భవిష్యత్తు కూడా కాంగ్రెస్‌దే. మనుషులను మనుషులుగా చూసే పార్టీ కాంగ్రెస్ అన్నారు. అయితే బీజేపీ మాత్రం మత రాజకీయాలను ప్రోత్సహిస్తోంది" అని ఎంపీ డాక్టర్ కడియం కావ్య



విమర్శించారు.అనంతరం జుబేదా హుస్సేన్ ని ఘనగా సన్మానించి, ఆమెకు శాలువా కప్పి జ్ఞాపిక అందజేశారు. వారు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మహమ్మద్ రియాజ్, మైనార్టీ ఎంప్లాయిస్ నేషనల్ ప్రెసిడెంట్ ఫరూఖ్ ఇతర ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యావేత్తలు తదితరులు పాల్గొన్నారు.

# కోన్ రెడ్డి ఉపేంద్ర దేహ దానము ప్రభుత్వ మెడికల్ కాలేజీకి అప్పగింత.

## భావి వైద్యుల వైద్య విద్య నిమిత్తం మెడికల్ కాలేజీ కి దేహ దానం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

చెన్నారావు పేట మండలం, ఉప్పరపల్లి గ్రామ నివాసి, కోన్ రెడ్డి ఉపేంద్ర 80 ఆదివారం న మరణించగా, వారి కుమారుడు రామ్ మోహన్ రెడ్డి, మనుమడు ట్విన్కిల్, సహకారంతో సమాజ పితం కోరి, వైద్య విద్యా నిమిత్తం మెడికల్ కాలేజీకి దేహదానం చేయుటకు అంగీకరించారు.తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో ప్రత్యేక అంబులెన్స్ లో దేహాన్ని నర్సంపేట గవర్నమెంట్ మెడికల్ కాలేజీ అనాటమీ విభాగానికి అప్పగించడమైనది. ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్య కీ అనాటమీ విభాగపతి కు అప్పగించనైనది. ప్రిన్సిపాల్ డాక్టర్ సంధ్య మాట్లాడుతూ పార్టీవ దేహం ఎంబిబిస్ విద్యార్థుల మెడికల్ చదువుకు, సర్జరికి, వైద్య పరిశోధనకు ఉపయోగపడుతుంది, ఒక నిశ్శబ్ద గురువుగాను, భావి వైద్యులకు ప్రత్యేక్ష పాఠ్య బోధన జరుగుతుంది అని



పేర్కొన్నారు. చివరలో వీరి భర్త ఆయిల్ రెడ్డి పార్తివ దేహాన్ని కూడా మన కళాశాలకి ఇచ్చారు, వాస్తవంగ చిన జీయర్ స్వామి వారి ఆశయాలు సమాజ హితం ప్రకృతిలో ఉన్న జీవాలకి, సమాజానికి మనము ఎలాంటి ఇట్టి త్యాగం చేయ్యాలని, పార్థివ దేహం




అప్పగించడం వారి త్యాగం మరువలేనిది వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదములు అని అన్నారు.ఈ కార్యక్రమం లో బంధుమిత్రులు మనవలు మనుమరాళ్లు, రాఘవరెడ్డి, బుచ్చిరెడ్డి, సాంబారెడ్డి, లక్ష్మారెడ్డి, చింతకింది అశోక్, జైందర్ రెడ్డి,విటి బాధ్యులు, చల్ల వెంకట్ రెడ్డి ఉమారెడ్డి, దాస్యం. రంగనాధస్వామి పాల్గొన్నారు.తెలంగాణ నేత్ర శరీర అవయవాల దాతల అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కోన్ రెడ్డి మల్లారెడ్డి, కార్య వర్గ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అక్షర రత్న పురస్కారంతో కొత్తపల్లికి ఘనసత్కారం

## అభినందించిన వికాస వేదిక పలువురు ప్రముఖులు

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి జూన్ 5:**

నగరానికి చెందిన కవి రచయిత మిమిక్రీ కళాకారుడు కొత్తపల్లి కృష్ణారావు అక్షర రత్న పురస్కారంతో ఘనంగా సత్కరించబడ్డారు. సవ్యసాచి గ్రూపు ఆఫ్ ఇండియా – శ్రీ శ్రీ కళావేదిక.. కృష్ణ వేణి కవితోత్సవం విజయవాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సమావేశ మందిరంలో ఆదివారం ద్విశత కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ కవి సమ్మేళనంలో కొత్తపల్లి "కల్మషాలు లేని లోకం కోసం " శీర్షికన రాసిన కవితను ఆలపించారు. అనంతరం జరిగిన సభలో ఆయనకు"అక్షర రత్న" పురస్కారంతో శాలువా కప్పి మేమేంటో అందజేసి ఘనంగా సత్కరించారు. కళా రత్న రంగిశెట్టి రమేశ్ , శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ కళారత్న కత్తిమండ ప్రతాప్ కుమార్ చేతుల మీదుగా సత్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా వికాస వేదిక సాహిత్య సంస్థ ప్రధాన కార్యదర్శి లెనిన్ శ్రీనివాస్, గాజుల భారతి, బుక్కా సత్యనారాయణ కవి కృష్ణా రావు ను అభినందించారు.సవ్యసాచి గ్రూపు ఆఫ్ ఇండియా – శ్రీ శ్రీ కళావేదిక.. కృష్ణ వేణి కవితోత్సవం విజయవాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సమావేశ మందిరంలో ద్విశత కవి సమ్మేళనం లో ఖమ్మం పట్టణానికి చెందిన కవి రచయిత మిమిక్రీ కళా కారుడు కొత్తపల్లి కృష్ణారావు " కల్మషాలు లేని లోకం కోసం "అన్న కవితకు "అక్షర రత్న "పురస్కారం అందుకోవడం జరిగింది.కళా రత్న రంగిశెట్టి రమేశ్ గారు, శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ కళారత్న కత్తిమండ ప్రతాప్ కుమార్ గార్ల చేతుల మీదుగా సత్కారం అందుకోవడం జరిగింది.ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 200 మంది కవులు తమ కవితా గానం వినిపించారు.ఈ సందర్భంగా వికాస వేదిక సాహిత్య సంస్థ ప్రధాన కార్యదర్శి లెనిన్ శ్రీనివాస్, గాజుల భారతి, బుక్కా సత్యనారాయణ గారు కవి కృష్ణా రావు ను అభినందించారు.



# తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర జర్నలిస్టుల కార్యవర్గ సమావేశం నిర్వహణ

### జర్నలిస్టుల సంక్షేమానికి సమష్టి కృషి అవసరం

### హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి/హైదరాబాద్, నీలగిరి వార్త:**

జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు, మీడియా యాజమాన్యాలు, పాత్రికేయ సంఘాలు సమన్వయంతో పనిచేయాలని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. ఆదివారం హైదరాబాద్ లోని హైబిట్స్ లో గల తెలంగాణ సరస్వత పరిషత్ ఆడిటోరియంలో టీజేఏ గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర జర్నలిస్టుల కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. నిజాయితీ, నిబద్ధతతో వార్తలను ప్రజలకు అందించే పాత్రికేయుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా జర్నలిస్టులు తమ నైపుణ్యాలను మరింత పెంపొందించుకోవాలని సూచించారు. జర్నలిస్టులకు ఆరోగ్య బీమా, గృహ వసతి, పెన్షన్, ప్రమాద బీమా వంటి సంక్షేమ పథకాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు సానుకూలంగా స్పందించాలని కోరారు. రైల్వే పాసుల పునరుద్ధ ఓరణ అంశాన్ని మళ్లీ కేంద్రం దృష్టికి తీసుకెళ్తానని, జర్నలిస్టులకు గతంలో అమలులో ఉన్న రైల్వే ప్రయాణ రాయితీ పాసుల పునరుద్ధరణ అంశాన్ని మరోసారి కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ హామీ ఇచ్చారు. రాష్ట్ర జర్నలిస్టుల కార్యవర్గ సమావేశంలో మాట్లాడిన ఆయన, ఈ అంశాన్ని గతంలోనూ కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినట్లు గుర్తు చేశారు. జర్నలిస్టుల వృత్తిపరమైన అవసరాలను దృష్టిలో ఉంచుకుని రైల్వే పాసుల సౌకర్యాన్ని పునరుద్ధరించాలని మరోసారి కేంద్ర ప్రభుత్వంతో చర్చిస్తానని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం, వారి వృత్తిపరమైన సౌకర్యాల కోసం తనవంతు కృషి కొనసాగుతుందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన జర్నలిస్టు ప్రతినిధులు తమ సమస్యలు, సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణతో పాటు సంక్షేమ కార్యక్రమాల అమలుకు సంఘటితంగా కృషి చేయాలని సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశంలో రాష్ట్ర టీజేఏ అద్వయిజరి కమిటీ చైర్మెన్ ఉప్పల లక్ష్మణ్ మాట్లాడుతూ టి జే ఏ ను ప్రభుత్వం గుర్తింపు ఇచ్చిందని, అన్ని జిల్లాలో అక్రిడిటేషన్ కమిటీలు వేశామని, డిఎంఏసీ కమిటీలు జిల్లాలో టి జే ఏ సభ్యత్వం పెంచాలన్నారు. టి జే ఏ ను ప్రభుత్వం గుర్తించినందుకు ప్రభుత్వనికి కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ఎన్ యూ జే (ఐ) కృషి చేస్తుందని ఎన్ యూ జే (ఐ) జాతీయ ఉపాధ్యక్షుడు ఉక్కల్కర్ రాజేందర్ నాథ్ మాట్లాడుతూ అన్నారు. జర్నలిస్ట్ రైల్వే పాస్ ల గురించి పలుమార్లు కేంద్రం మంత్రుల దృష్టికి తీసుకెళ్ళాం అన్నారు. టి జే ఏ అక్రిడిటేషన్ జిల్లా కమిటీలకు పలు సూచనలు చేసారు.టి జే ఏ కు తెలంగాణ ప్రభుత్వం గుర్తింపు ఇచ్చినందుకు సీఎం.రేవంత్ రెడ్డి కి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, టి జే ఏ కు ప్రభుత్వ గుర్తింపు కోసం సహకారం అందిస్తున్న హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కు కృతజ్ఞతలు తెలిపారు.టి జే ఏ రాష్ట్ర అధ్యక్షులు రమణ రావు మాట్లాడుతూ రాష్ట్ర అక్రిడిటేషన్ కమిటీ సభ్యునిగా అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ వచ్చేలా చేస్తున్నాం అన్నారు. సమిష్టి కృషి వల్ల ప్రభుత్వం టి జే ఏ ను గుర్తించిందన్నారు. జిల్లాలో జర్నలిస్టుల సమస్యలపై తమ దృష్టికి తేవాలన్నారు. జిల్లా అక్రిడిటేషన్ కమిటీల సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ నిజామొద్దీన్ మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి ఉంటుందన్నారు. తెలంగాణ తెలుగు







దేశం పార్టీ అధికార ప్రతినిధి డాక్టర్. ఏ ఎస్ రావు జర్నలిస్తుల సంక్షేమం పై మాట్లాడారు. ఈ సమావేశంలో ఎన్ యూ జే (ఐ )కార్యవర్గ సభ్యుడు ధన్నారపు రాజలింగం మాట్లాడుతూ జర్నలిస్టులంతా ఏకతాటిపై వచ్చి ఉప్పల లక్ష్మణ్ ఆధ్వర్యంలో టి జే ఏ యొక్క కార్యక్రమాలను విస్తరింప చేయాలని తెలిపారు. టిజేఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరీ, టిజేఏ రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షుడు ఖాసీం, కార్యదర్శి నాగస్వామి, కోశాధికారి ఖలీల్ అహ్మద్, పలు జిల్లాల డిస్ట్రిక్ట్ అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు, జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు పాల్గొన్నారు.

# వేములవాడలో ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని వేములవాడలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల మరియు వేములవాడ నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పెద్ద ఎత్తున హాజరై రాజన్న ఆలయ అనుబంధ దేవాలయమైన భీమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కోడె మొక్కులు చెల్లించుకున్నారు అలాగే పట్టణంలోని మహంకాళి చౌరస్తా వద్ద జెండా ఆవిష్కరించి,కేక్ కట్ చేసి ఘనంగా సంబురాలు జరుపుకున్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ గారి మార్గదర్శకత్వంలో నడుస్తూ రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో జనసేన జెండా ఎగురవేసే దిశగా పని చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా కోఆర్డినేటర్ పెంటల మహేష్,వేములవాడ నియోజకవర్గ నాయకులు నేరెళ్ళ నరేష్ గౌడ్,కొలగాని చందు,పవన్, చింతపంటి సాయికృష్ణ,ఎడెల్లి హర్షక్,మెడిశెట్టి రోహిత్,శ్రవణ్,సాయి కిరణ్,దుమాల మనోజ్,షాదుల్ల,కామని ప్రశాంత్,పవన్ కళ్యాణ్ అభిమానులు,పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.








# వేములవాడలో మాల సంఘం బోనాల సందర్భంగా బీజేపీ నేతలు సందడి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

జిల్లా ఎస్సీ మోర్చా నేత సంటి మహేష్ కు శుభాకాంక్షలు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని మాల సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ తల్లికి నిర్వహించిన బోనాల వేడుకలు ఆదివారం భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఈ సందర్భంగా బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి సంటి మహేష్ ను వారి నివాసంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శులు ప్రతాప రామకృష్ణ, రేగుల మల్లికార్జున్ లు కలిశారు. ఈ సందర్భంగా సంటి మహేష్ కు వారు బోనాల శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రతాప రామకృష్ణకు సంటి మహేష్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. వారి వెంట సంటి అంజిబాబు విజయ్ తదితరులు ఉన్నారు.



# ప్రమాద బాధితులకు అండగా నిలిచిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

బిక్నూర్ టోల్ ప్లాజా వద్ద క్షణాల్లో స్పందించి గాయపడిన వారిని ఆసుపత్రికి తరలింపు -- మానవత్వాన్ని చాటుకున్న షబ్బీర్ అలీ.ప్రజా సేవ అంటే కేవలం సభలు, సమావేశాలకే పరిమితం కాదని, ఆపదలో ఉన్న వారికి వెంటనే అండగా నిలబడటమే నిజమైన సేవ అని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మరోసారి నిరూపించారు.ఆదివారం కామారెడ్డి పట్టణంలో పలు కార్యక్రమాల్లో పాల్గొని హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం అవుతున్న సమయంలో బిక్నూర్ టోల్ ప్లాజా సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదాన్ని గమనించిన షబ్బీర్ అలీ వెంటనే తన వాహనాన్ని ఆపించారు. ప్రమాదంలో గాయపడిన వారి వద్దకు స్వయంగా వెళ్లి వారి పరిస్థితిని తెలుసుకుని, ఆలస్యం చేయకుండా అంబులెన్స్‌ను సమకూర్చి అత్యవసర వైద్య సహాయం అందేలా చర్యలు చేపట్టారు.గాయపడిన వారిని స్వయంగా పర్యవేక్షిస్తూ సమీప ఆసుపత్రికి తరలించే వరకు అక్కడే ఉండి అధికారులతో, వైద్య సిబ్బందితో సమన్వయం చేశారు. ప్రతి క్షణం విలువైనదని భావించి, బాధితుల ప్రాణాలను కాపాడేందుకు వేగంగా స్పందించిన ఆయన తీరును అక్కడ ఉన్న ప్రజలు అభినందించారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ, “ప్రమాదంలో గాయపడిన వారికి సమయానికి వైద్యం అందితే ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చు. ఆపదలో ఉన్నవారిని చూసి వెళ్లిపోవడం కాదు, వారికి చేతనైన సహాయం చేయడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత. మానవత్వం కంటే గొప్పది మరొకటి లేదు” అని అన్నారు. షబ్బీర్ అలీ చూపిన మానవత్వం, వెంటనే స్పందించిన తీరు స్థానికులను కదిలించింది. ప్రజాప్రతినిధి అంటే ప్రజల కష్టసుఖాల్లో తోడుగా నిలిచే వ్యక్తి అని ఆయన మరోసారి తన ఆచరణతో నిరూపించారని పలువురు ప్రశంసించారు.









# కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

### నరసన్నపల్లి సర్పంచ్ రసమోల్ల రవి సహా 20 మంది చేరిక

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి మండలం నరసన్నపల్లి గ్రామ సర్పంచ్ రసమోల్ల రవి ఆధ్వర్యంలో పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆలే శ్రీకాంత్, రసమోల్ల భూమయ్య, చందన స్వామి, చందన చంద్రం, రసమోల్ల రాజయ్య, ధ్యాప చిన్న అంజయ్య, పిట్టల నర్సింలు, ఆలే రాజయ్య, రసమోల్ల స్వామి, ధ్యాప రవి తదితరులు సహా సుమారు 20 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి,



సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు విశేషంగా ఆకర్షితులవుతున్నారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, రైతులు, మహిళలు, యువత, విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తోందని, అందుకే అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని చెప్పారు.పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు సముచిత గుర్తింపు, గౌరవం లభిస్తుందని, ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో డిసిసి మాజీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు, రాష్ట్ర యువజన నాయకులు మహమ్మద్ ఇలియాస్, కామారెడ్డి మండల అధ్యక్షులు రాజా గౌడ్, కామారెడ్డి పట్టణ అధ్యక్షులు ఐరేని సందీప్, యువజన కాంగ్రెస్ నాయకులు హనుమాన్ల, రామ్ కుమార్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు భూమని బాలరాజ్, రెడ్డి నాయక్ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ సామాజిక సమస్యల పరిష్కారానికే టాస్క్ ఏర్పాటు

### మేధావులు మౌనం విడనాడాలి

### టాస్క్ రాష్ట్ర అధ్యక్షులు ఎర్రోజు శ్రీనివాస్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కర్షక్ బి.ఎడ్ కళాశాలలో తెలంగాణ అధ్యయన సమాలోచన కేంద్రం (టాస్క్) కామారెడ్డి జిల్లా సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని కార్యవర్గాన్ని ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన టాస్క్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఎర్రోజు శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సమస్యలను ప్రభుత్వాలకు తెలియజేస్తూ,సమాజాన్ని చైతన్యవంతం చేయడం కోసమే సంస్థ ఏర్పాటు చేయడం జరిగిందని కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉన్న సమస్యలను త్వరలోనే అధ్యయనం చేసి ఆ సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసి పరిష్కరించే దిశగా ప్రయత్నం చేస్తామని అన్నారు. తెలంగాణ కోసం అసలు బాసిన అమరుల ఆశయాలు,ఆకాంక్షలను సాధించడమే ధ్యేయంగా ముందుకు కదులుతామని అన్నారు.మేధావుల మౌనం దేశానికే ప్రమాదకరమని ప్రశ్నించే తత్వాన్ని ప్రతి ఒక్కరిలో పెంపొందించాల్సిన అవసరం ఉందని త్యాగాల పునాదుల మీదనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని సమగ్ర అభివృద్ధి తెలంగాణ లక్ష్యంగా ముందుకు వెళ్లాలని ఆ లక్ష సాధన దిశగా టాస్క్ పనిచేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సలహాదారులు ప్రకాష్, రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్,డాక్టర్ బాలు,పర్ష వెంకటరమణ,నరేందర్ గౌడ్,జలిగామ శ్రీకాంత్, కరుణాకర్ రావు, కిరణ్ కుమార్,కొంక దేవేందర్, ఎర్రం చంద్రశేఖర్, ప్రమోద్ లు పాల్గొనడం జరిగింది.

